జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :145 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 09 ఆదివారం 2025



వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# ఢిల్లీ పీఠంపై కమలదళం

ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు వారికి సెల్యూట్ చేస్తున్నా..ప్రధాని మోడీ వెల్లడి


- ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ



# 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

## విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ



అమరావతి:ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995–2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్టాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది.

బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే.

# అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం



**వైఎస్ఆర్ కడప:** కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే రో÷–లడెక్కు తాం.రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు. కానీ ఈ 9 నెలల్లో రూ.1.40 లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా. హామీలు అమలు చేయాల్సిన బాధ్యత వారిదే. ఆనాడు అలవిగాని హామీలు ఇచ్చి..ఓటరు దేవుడా అంటూ దండాలు పెట్టి ఇప్పుడు ఘోరంగా మోసం చేస్తున్నారు. ' అని అన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు

అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి : మాజీ మంత్రి కేటీఆర్

# ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ



హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

కరీంనగర్:ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి
ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

## ట్రంప్ ఆదేశాలకు చుక్కెదురు

న్యూయార్క్: ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన సంగతి ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్ఏఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

## శీష్‌మహహల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి

**న్యూఢిల్లీ:** 2011 దిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజ్రీవాల్. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజ్రీవాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజ్రీవాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి దిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజ్రీవాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. దిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది.

# ఢిల్లీ పీఠంపై కమలదళం

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని



విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి
తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్
వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ
నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

## కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్దాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్దం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు
నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

## మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ: రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్దాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దుతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజ్రీవాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

**కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు**

**అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి : మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తంతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

## రిజల్ట్ చూసైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి : రఘునందన్‌రెడ్డి



హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికలు చూసైనా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

# సంపాదకీయం

## కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

# క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

ఉదయం న్యూస్ వనపర్తి.



ఎమ్మెల్యే మేఘారెడ్డి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు.ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు . క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు. యువకులుఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో వేడెక్కిన గ్రూపు రాజకీయాలు

రాయచోటి, ఫిబ్రవరి 8: (ఉదయం ప్రతినిధి)

గ్రూపు రాజకీయాలకు అన్నమయ్య జిల్లా పెట్టింది పేరు . అధికార టిడిపితో బాటు వైకాపా లో రోజురోజుకు ఈ గ్రూపు రాజకీయాలు పెరిగిపోతున్నాయి .దీంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి .చివరకు జనసేన బీజేపీ లలో కూడా గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి అంటే అన్నమయ్య జిల్లాలో రాజకీయ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి అర్థం చేసుకోవచ్చు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట, కోడూరు ,పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో రాయచోటి, కోడూరు, పీలేరు, మదనపల్లి నియోజకవర్గాలు టిడిపి కైవసం చేసుకోక, రాజంపేట, తంబళ్లపల్లెలో వైకాపా అభ్యర్థులు గెలుపొందారు. ముఖ్యంగా అన్ని నియోజకవర్గాలలో అధికార టిడిపి లోనే గ్రూపు రాజకీయాలు ఎక్కువగా నడుస్తున్నాయి .ముఖ్యంగా రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ,నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రసాద్ బాబుల మధ్య వర్గ పోరు రోజురోజుకు పెరుగుతోంది. చివరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టిడిపి నాయకుల్లో వర్గ పోరు తీవ్రతరంగా మారింది. మండలాల్లో నాయకులు సైతం గ్రూపు రాజకీయాలకు దిగుతున్నారు .మరీ ముఖ్యంగా ఈ వర్గ పోరు గ్రామాలను తాకింది. దీంతో రాయచోటి నియోజకవర్గం లోని తెలుగుదేశం నాయకుల్లో తలెత్తిన వర్గపోరుతో కార్యకర్తలు నాయకులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నామని వాపోతున్నారు .అలాగే టిడిపి తో పాటు వైకాపాల్లోనూ వర్గ పోరు మొదలైంది .మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీ వీడి వైకాపాలో చేరిన రమేష్ రెడ్డి మధ్య వర్గ పోరు



ప్రారంభమైందని నియోజకవర్గంలోని పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు. అలాగే రాజంపేటలో టిడిపిలో వర్గ పోరు పతాక స్థాయికి చేరుకుంది .టిడిపి అభ్యర్థిగా నిలబడిన సుగవాసి బాలసుబ్రమణ్యం వైకాపా అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి చేతిలో ఓడిపోయారు .అయితే టిడిపిలో బాలసుబ్రమణ్యం అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజుల మధ్య తీవ్రస్థాయిలో వర్గ పోరు నడుస్తోంది. ఇటీవల కాలంలో రెండు మూడు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఈ ఇరువురు నాయకులు మధ్య విభేదాలు తలెత్తి వారి వారి అనుచరులు బాహాటంగానే వాదులాటకు దిగారు . అలాగే మరో టిడిపి నాయకుడు బత్యాల చెంగల్ రాయుడు తో కూడా వర్గ పోరు ఉందని నియోజకవర్గంలోని కార్యకర్తలు మదనపడుతున్నారు .వీరి పరిస్థితి ఇలా ఉంటే వైకాపాలను ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డిల మధ్య వర్గ పోరు నెలకొంది. చివరకు జనసేన లోను రాజంపేట నియోజకవర్గ నియోజకవర్గం లో గ్రూపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. కోడూరు లోను జనసేన ఎమ్మెల్యే శ్రీధర్ టిడిపి టిడిపి ఇన్చార్జ్ రూపనంద్ రెడ్డి మధ్య గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు అంగీకరిస్తున్నారు. వైకాపాలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మండల నాయకుల మధ్య వర్గ పో రుతో అంతరం పెరిగిపోతోంది .అలాగే మదనపల్లెలో టిడిపిలో వర్గపూరు గ్రూపు రాజకీయాలు రోజురోజుకు ముదురుతున్నాయి .ఎమ్మెల్యే షాజహాన్ భాష మాజీ ఎమ్మెల్యే దోమలపాటి రమేష్, టిడిపి నియోజకవర్గ నాయకులు శ్రీరామ్ చిన్నబాబుల మధ్య గ్రూపు రాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తక్షణమే ఈ గ్రూపు రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టకపోతే నియోజకవర్గంలో టిడిపి పార్టీ పరిస్థితి బలహీనపడుతుందని టిడిపి కార్యకర్తలు వాపోతున్నారు .అలాగే వైకాపా మాజీ ఎమ్మెల్యే జాకీర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నిస్సార్ అహ్మద్ ల మధ్య గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. అలాగే తంబళ్లపల్లె నియోజకవర్గంలోనూ టిడిపిలో గ్రూపు రాజకీయాలు తీవ్రతరం అయ్యాయి. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన జయ చంద్ర రెడ్డికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ గ్రూపుల మధ్య వర్గపోరు పెరిగింది వైకాపా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి తో మండల వైకాపా నాయకుల మధ్య సఖ్యత లేదని గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయని వైకాపా నాయకులు చర్చించుకుంటున్నారు .ఇక పీలేరు నియోజకవర్గంలో ఇటు టిడిపిలోనూ అటు వైకాపాలు వర్గ పోరు కొంతమేర తక్కువగా ఉంది ..మొత్తం మీద టిడిపి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి వర్గ పోరు లేకపోయినా మండలంలోని టిడిపి నాయకుల మధ్య వర్గపోరు ఉందంటున్నారు. అలాగే వైకాపాలో వైకాపా ఇన్చార్జ్ చింతల రామచంద్రారెడ్డి కి ఎవరితోనూ గ్రూపు రాజకీయాలు లేకపోయినప్పటికీ గ్రామాలలో మండలాలలో వైకాపా నాయకులు మధ్య తలెత్తుతున్న విభేదాలతో తల పట్టుకుంటున్నారని కార్యకర్తలు మదన పడుతున్నారు .ఇరు పార్టీలలోను రోజురోజుకు పెరుగుతున్న ఈ గ్రూపు రాజకీయాలకు ఇకనైనా వారి వారి పార్టీల అధినాయకులు ఫుల్ స్టాప్ పెట్టకపోతే పరిస్థితి చేయి దాటే ప్రమాదం ఉందని ఇరు పార్టీల కార్యకర్తలు నాయకులు వాపోతున్నారు. ముఖ్యంగా టిడిపిలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లాలో టిడిపి నియోజకవర్గాలలో నెలకొన్న గ్రూపు రాజకీయాలకు అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు .ఇటీవల రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద ఈ గ్రూపు రాజకీయాల గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

వైకాపాలో నెలకొన్న ఈ గ్రూపు రాజకీయాలను అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాయలసీమ ఇంచార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు ఈ గ్రూపు రాజకీయాలకు కంట్రోల్ చేసేందుకు వీరి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పలువురు వైకాపా నాయకులు తెలిపారు. మరి ఈ రెండు పార్టీలలో నెలకొన్న గ్రూపు రాజకీయాలను ఎంత మేరకు అడ్డుకట్ట వేస్తారు వేచి చూడాల్సిందే.



## నిబద్ధతతో మంచి విలువలను కలిగిన వ్యక్తి సోమరాజు

### గాదిరాజు బాబును పరామర్శించిన మంత్రి నిమ్మల రామానాయుడు

భీమవరం :

నీతి నిజాయితీ నిబద్ధతతో మంచి విలువలను కలిగిన వ్యక్తి సోమరాజు అని, ఆయన భౌతికంగా లేకపోయినా అందరి మనస్సులోనే ఉన్న వ్యక్తి అని రాష్ట్ర మంత్రి డా నిమ్మల రామానాయుడు అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు )ను వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి రామానాయుడు శనివారం పరామర్శించారు. బాబు వారి తండ్రి ఈనెల 19న మృతి చెందారు. సోమరాజు (94) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను

పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ సోమరాజు మంచి మానవతా విలువలు కలిగిన మహోన్నతమైన వ్యక్తి అని సూపెరిండెంటెంట్ ఇంజినీర్ గా రోడ్లు భవనాల శాఖలో గొప్ప సేవలు అందించారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజు, వేండ్ర శ్రీను, రేవు వెంకన్న, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, మైలబత్తుల ఐజాక్ బాబు, పాల పెద్ద అబ్బులు, అంగర వెంకట్, చెల్లబోయిన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి రాజు ఎవరు?



న్యూ ఢిల్లీ :

–ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోతుంది. భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించింది. సుమారు 27 ఏళ్ల తర్వాత దేశరాజధాని ఢిల్లీలో కమలం జెండా ఎగిరింది. బీజేపీ సర్కారు గద్దెనెక్కబోతోంది. అయితే, ఇప్పుడు సీఎం రేస్ లో ఎవరు ఉన్నారనే ఆసక్తి సర్వత్రా నెలకొంది పర్వేష్ వర్మ. ఢిల్లీ బీజేపీలో ముఖ్యమైన నేత. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ ను ఓడించారు. న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 3వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. పర్వేష్ వర్మ.. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. కేజ్రీవాల్ ను ఓడించడం అనేది ఆయనకు ప్లస్ పాయింట్ గా మారుతుంది.మాజీ ఎంపీ రమేష్ బిధూరీ. ఆయన ఆప్ సీఎం అతిషీ మీద పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయనకు గట్టి పట్టు ఉంది. గుజ్జర్ సామాజికవర్గాన్ని ప్రభావితం చేయగల నేత. ఓద్దైనా ఓపెన్ గా మాట్లాడ తారు. జనాల్లో ఉంటారనే పేరు ఉండడం ఆయనకు ప్లస్. ఓడిపోయినా సరే సీఎంను చేద్దామని బీజేపీ హైకమాండ్ భావిస్తే ఆయనకు కలిసొస్తుంది.బన్సూరీ స్వరాజ్. ఆమె కేంద్ర మాజీ మంత్రి, ఢిల్లీ మాజీ సీఎం దివంగత సుష్మా స్వరాజ్ కూతురు. ఫస్ట్ టైమ్ ఎంపీ. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో న్యూఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. సుష్మా స్వరాజ్ కూతురు అనే ప్లస్ పాయింట్

ఉండడం వల్ల ఆమె కూడా రేస్ లో ఉండొచ్చు.కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా రేస్ లో కి వచ్చే అవకాశం ఉంది. 2014 నుంచి 2024 వరకు ఆమె కేంద్రమంత్రిగా చక్రం తిప్పారు. బీజేపీ హైకమాండ్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అమేథీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ చేతిలో ఓడిపోయారు.ఇక మరో లీడర్ దుష్యంత్ గౌతమ్. బీజేపీ జాతీయ కార్యదర్శి. కరోల్ బాగ్ నుంచి పోటీ చేశారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉంది. రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. దళితుడు. ఈ ఈక్వేషన్స్ అన్నీ కలసి వస్తే ఆయన లక్కీగా సీఎం అయ్యే అవకాశాలు లేకపోలేదు.బీజేపీలో పేరున్న మరో

ఎంపీ మనోజ్ తివారీ పేరు కూడా పరిశీలనలోకి రావొచ్చు. 2014 నుంచి ఆయన ఈశాన్య ఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుస్తున్నారు. ఆయన ఢిల్లీ బీజేపీ అధ్యక్షు డిగా ఉన్న సమయంలోనే 2017లో మున్సిపల్ కార్పొ రేషన్ ఆఫ్ ఢిల్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథం వైపు నడిపారు. పూర్వాంచలీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన్ను ఎంపిక చేసే అవకాశాలు లేకపోలేదు.

# నకిలీ ఇంటి పట్టాల కేసు కంచికేనా....?

**పలువురు అమాయకులపై అప్పట్లో కేసులు నమోదు**

**బద్వేల్ నియోజకవర్గంలో 4 వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు కబ్జా**

**అంచనా వేసిన పోలీస్ రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ ఇంటి స్థలాలు నకిలీ పట్టాల తయారీలో డాన్ కీలకం**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్‌లో భూభాగోతం రెండు సంవత్సరాల క్రితం వెలుగులోకి వచ్చింది అప్పట్లో కొందరు వైసీపీ నేతలు రెవిన్యూ సిబ్బందితో కుమ్మక్కై డీకేటీ పట్టా భూములకు సైతం నకిలీ పట్టాలు తయారు చేయించి విక్రయాలు చేశారు కోట్లాది రూపాయల సొమ్ము చేసుకున్నారు దీనిపై అప్పటి ఆర్డీవో దృష్టి పెట్టడంతో 17 మందిపై కేసు నమోదు అయింది నిందితులనుంచి పెద్ద ఎత్తున నకిలీ పట్టాలు రెవెన్యూ స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు ఆ తరువాత ఈ కేసు మరుగున పడింది బద్వేల్ లో భూ అక్రమాలపై తాజాగా కూటమి ప్రభుత్వం చర్యలకు దిగింది ఈ నేపథ్యంలో నకిలీ పట్టాల కేసులపై దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరుతున్నారు

బద్వేల్ పట్టణం బద్వేలు గోపవరం మండల కలయిక పట్టణానికి సంబంధించి గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ పొలం ఎక్కువగా ఉంది ఎక్కువ శాతం ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు ఉన్నాయి పట్టణం నానాటికి విస్తరిస్తుంది చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు తమ పిల్లల చదువుల కోసం వృత్తి వ్యాపారాల రిత్యా బద్వేల్ పట్టణానికి వచ్చి నివాసం ఉంటున్నారు దీంతో స్థలాల ధరలకు రెక్కలు వచ్చి డీకేటి భూములు కూడా లక్షల రూపాయలు పలుకుతున్నాయి ఈ క్రమంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో డీకేటి భూములకు నకిలీ పట్టాలు విక్రయించి భూముల వివాదాలకు తెర లేపారు భూమాఫియా గ్యాంగ్ బద్వేల్ లో ప్రభుత్వ స్థలాలను పేదల భూములను నకిలీ పట్టాలతో ఆక్రమించిన తీరు అప్పట్లో కడప జిల్లాలో కలకలం రేపింది ఈ వ్యవహారంలో కొందరు వైసీపీకి చెందిన నేతలు ప్రధానంగా బద్వేలు పట్టణంలో కీలకమైన ఎన్జీవో కాలనీలో నకిలీ పట్టాలు పుట్టించి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి బద్వేలు రెవెన్యూ డివిజన్ అయిన తర్వాత మొదటి ఆర్డిఓ ఆకుల వెంకటరమణ నకిలీ పట్టాలపై ఉక్కు పాదం మోపడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది నకిలీ ఇంటి పట్టాల తయారీలో కీలక సూత్రధారులు పాత్రధారులపై మెరుపుదాడులు చేశారు చాలావరకు ఆధారాలు సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు అప్పట్లో పోలీస్ శాఖ కూడా హడావుడి చేసి 17 మందిపై కేసు నమోదు చేసింది ఈ 17 మందిలో కొందరు ఏ పాపం తెలియని వారు కూడా ఉన్నారు అయితే కొందరి మాత్రమే అరెస్ట్ చేశారు మరికొందరు వైసీపీకి చెందినవారు కావడంతో వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదు భూముల కబ్జాలు బయటికి తీసి నకిలీల గుట్టు రట్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన తీరు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది అప్పట్లో బద్వేలు భూముల దందాపై ఇటు పోలీస్ ఇటు రెవెన్యూ శాఖలు చేపట్టిన చర్యలపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి ఒక బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు కబ్జాలకు గురి అయినట్లు రెవెన్యూ పోలీస్ అధికారులు అంచనా వేశారు

**పెద్దల బండారం బయటపడలేదు**

నకిలీ పట్టాలతో భూముల ఆక్రమునకు సంబంధించి బద్వేల్ లో వైసీపీకి చెందిన పెద్దల బండారం బయటపడుతుందని అందరూ ఎదురు చూశారు అయితే ఏమైందో ఏమోగానీ ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నకిలీ పట్టాల కేసు గప్చిప్ అయింది నకిలీ దందా నడిపే వారిపై మాత్రం చర్యలు తీసుకున్నారు తప్ప దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోలేదు వారు ఎవరు అనే విషయాలపై ఆరా తీసి ఉంటే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయి ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది కాగా బద్వేల్ మండలం ఒక గ్రామానికి చెందిన డాన్ బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఇంటి స్థలాలు కబ్జా చేయడంలో నకిలీ ఇంటి పట్టాల తయారీలో చాలా కాలంగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికీ అధికార పార్టీని అడ్డుపెట్టుకొని కబ్జాలు నకిలీ పట్టాలు తయారు చేయించడంలో మునిగి పోయినట్లు తెలిసింది నకిలీ పట్టాలు భూముల కబ్జాలపై పోలీసులు కేసు నమోదు చేసిన ఏడుగురి మాత్రమే అరెస్ట్ చేశారు మిగిలిన పదిమంది వైసిపి నాయకులు కవడంతో వారిపై కేసులు నమోదు చేసిన అరెస్ట్ చేయలేదు బద్వేలు పట్టణంలో గత 10 సంవత్సరాలుగా నకిలీ పట్టాలతో భూముల వివాదాలు జరుగుతూనే ఉన్నాయి ముఖ్యంగా వైసిపి ప్రభుత్వ హయాంలో ఇవి భరించలేనంత ఎక్కువయ్యాయి దీని వెనుక బద్వేలు నియోజకవర్గానికి చెందిన వైసిపి ముఖ్య నేతకు కావలసినవారు ఉండడంతోనే అప్పట్లో పోలీసులు రెవెన్యూ వారు ఈ కేసును పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి

**కదలని డొంక**

ఏదైనా కేసులో చిన్న క్లూ దొరికితే చాలు దాన్ని శోధించి కలుగులో ఉన్న ఎలుకను పోలీసులు బయటికి తీసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి

కానీ బద్వేలు లో రెండు సంవత్సరాల క్రితం వెలుగు చూసిన నకిలీ పట్టాలకు సంబంధించిన కేసులో ఎస్సీ ఎస్టి బిసి కులాలకు చెందిన వారిని మాత్రమే అరెస్టు చూపించారు ప్రముఖుల పేర్లు బయటికి వచ్చినప్పటికీ వారి అక్రమాల వ్యవహారం బయటికి పొక్కనివ్వకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం మారింది అధికారులు మారారు ఇప్పటికైనా నకిలీ పట్టాల భూములు కబ్జాల కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని దీని వెనుక ఉన్న అసలు వ్యక్తులను బయటపెట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు నకిలీ పట్టాల కేసు ప్రభుత్వ భూముల కబ్జాల విషయంలోనూ ఇప్పటికే బద్వేలు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం

## కొలిమిగుండ్లలో చెన్నప్పను అరెస్ట్ చేసిన పోలీసులు...

**కొలిమిగుండ్ల, జనవరి 07,(ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన చెన్నప్పను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. అన్సర్ భాష వద్ద నుండి స్థలం పంచాయతీ తెంచుతానాన్ని చెప్పి రెండు లక్షలు చెన్నప్ప ఇప్పించుకొని మరో ఐదు లక్షలు ఇవ్వాలని అన్సర్ భాషను చెన్నప్ప బెదిరించినట్లు అన్సర్ భాష కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు. ఈ కేసులో చెన్నప్పను అరెస్టు చేసినట్లు రమేష్ బాబు వెల్లడించారు. ఇతనిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని సీఐ రమేష్ బాబు అన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**ఉదయం న్యూస్: దేవనకొండ ఫిబ్రవరి 8**

ఐదు లక్షలు ఎంపీపీ నిధులతో సి సి రోడ్డు కార్యక్రమం లో పాల్గొన ఎంపీపీ భర్త కేడీసీసీ మాజీ డైరెక్టర్ దాసరి లుముంబ వెల్లమకూరు సర్పంచ్ భాస్కర్



దేవనకొండ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం అని దేవనకొండ ఎంపీపీ భర్త కేడీసీసీ మాజీ డైరెక్టర్ దాసరి లుముంబ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెల్లమకూరు మజారా గ్రామమైన సింగాపురం లో గ్రామ సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఎంపీపీ నిధులతో ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పని చేస్తామన్నారు.

## కాలుజారి బావిలో పడి మహిళ మృతి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి గ్రామం నందు కాలుజారి బావిలో పడి రాంపల్లి గ్రామానికి చెందిన చాకలి మధులక్ష్మి (42) వైఫ్ ఆఫ్ చాకలి రంగన్న శనివారం రోజున ఉదయం మృతి చెందినట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు. కూలి పనికి వెళ్లిన చాకలి మధులక్ష్మి నీటి కోసం బావి దగ్గరికి వెళ్లి బిందెలో నీళ్లు ముంచుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి ఊపిరాడక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలియజేశారు. చాకలి మధులక్ష్మి మరదలు హనుమక్క కాపాడాలని ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని గ్రామ ప్రజలు తెలియజేశారు.

## సంత్ సేవలల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం. ఎమ్మెల్యే మేఘ రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి.**




ఈనెల 15న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలల్ జయంతి వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించుకుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన సంత్ శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకల నిర్వహణ పై గిరిజన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు. ఇందులో గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగులు బాధ్యతలు తీసుకొని గిరిజన సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ కు పూజలు నిర్వహించేవిధంగా చూడాలన్నారు. అధికారులు, గిరిజన సంఘం నాయకులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించి వేడుకల నిర్వహణకు వనపర్తి జిల్లాకు రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగింది. దీనికి అనుగుణంగా కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

నిర్వహణ కమిటీకి స్థానిక శాసన సభ్యులు అధ్యక్షులు గాను, జిల్లా పౌర సంబంధాల అధికారి కన్వీనర్, అదనపు కలక్టర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ సభ్యులుగా ఉంటారు.

ప్రత్యేక అధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బా రెడ్డి, గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్, చంద్రు నాయక్, వాల్య నాయక్, గోవింద్ నాయక్, రాధ కృష్ణ, ఆంజనేయులు, అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్..ఎంపిటిసి ఎన్నికలపై బిగ్ అప్డేట్:




**ఫిబ్రవరి 15 లోగా ఎస్ఈసీ కీలక ఆదేశాలు..!**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలపై బిగ్ అప్డేట్ ఫిబ్రవరి 15 లోగా సిబ్బందికి శిక్షణ పూర్తి ఎస్ఈసీ కీలక ఆదేశాలు.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైంది. పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేసే ఆశావాహులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తుకు పైఎత్తు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై బిగ్ అప్డేట్ వచ్చింది. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికల కోసం అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని ఉత్తర్వులిచ్చింది. ఈనెల 15 లోగా శిక్షణ ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈ నెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో ఎంపిక చేసిన అధికారులకు మాస్టర్ ట్రైనర్ల శిక్షణ పూర్తయింది. వారితో అన్ని జిల్లాల్లోని ఎన్నికల సిబ్బందికి వెంటనే శిక్షణ ప్రారంభించి.. ఈనెల 12లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఇక ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈనెల 15లోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించింది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం అన్ని జిల్లాల్లో పోలింగ్ కేంద్రాల ఎంపిక ప్రక్రియ కూడా ఈనెల 15లోగానే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు మరో ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. తాజాగా ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సైతం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ నెల 11న ముసాయిదా కేంద్రాలను గుర్తించాలి. అదే రోజు వాటి జాబితాను ఆయా మండల పరిషత్‌ల పరిధిలో ప్రదర్శించాలి. అందులో ఏమైనా అభ్యంతరాలుంటే ఫిబ్రవరి 13 వరకు స్వీకరించి, 14న పరిష్కరించాలి. అదేరోజు జిల్లా కలెక్టర్లకు తుది ఎంపిక జాబితాను అందజేయాలి. ఫిబ్రవరి 15న ఆయా మండలాల పరిధిలో వాటిని ప్రదర్శించాలి. అని ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలు సిద్ధం చేశారు. తాజాగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల కోసం విడిగా మరొక జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నెల 10లోగా ముసాయిదా సిద్ధం చేయాలని ఆదేశించింది.

ఇక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీల సింబల్స్‌పై ఇందులో జాతీయ పార్టీలు కాంగ్రెస్, సీపీఎం, ఆమ్‌ఆద్మీలు, బీజేపీ, ప్రాంతీయ పార్టీలు బీఆర్ఎస్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఎంఐఎం, టీడీపీ, వైసీపీ, సీపీఐ, జనసేనలకు రిజిస్టరై ఉన్న గుర్తులను విడుదల చేసింది. స్వతంత్ర అభ్యర్థులకు కేటాయింపుల కోసం 37 ఫ్రీ సింబల్‌లతో కూడిన జాబితాను విడుదల చేసింది. కాగా, ఈనెల చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# టీ పీసీసీకి వర్కింగ్ ప్రెసిడెంట్లు వస్తున్నారు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మంత్రి పదవులు అడిగితే టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు ఇస్తోంది హైకమాండ్. మంత్రివర్గం కన్నా ముందు పార్టీ పదవుల్ని భర్తీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎప్పుడూ లేని విధంగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలని నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, ముస్లిం సామాజికవర్గాల నేతలకు అవకాశం ఇవ్వనున్నారు. అలాగే పార్టీలోని ఇతర పదవుల భర్తీపైనా ప్రకటన చేయనున్నారు. కానీ మంత్రి వర్గ విస్తరణకు మాత్రం హైమాండ్ ఇంకా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు.

సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇంక తన చేతుల్లో ఏమీ లేదని తేల్చేశారు. హైకమాండ్ నిర్ణయం మేరకే అంతా జరుగుతుందని, తాను ఎలాంటి జాబితాను కూడా ఇవ్వలేదని ఆయన చెబుతున్నారు. అంటే ప్రయత్నాలు చేసి చేసి రేవంత్ కూడా అలసిపోయారు. ఢిల్లీ వెళు_న్నారు. కాంగ్రెస్ పెద్దల్ని కలుస్తున్నారు కానీ రాహుల్ ను మాత్రం రేవంత్ కలవలేక పోతున్నారు. దీంతో ఆయనకు రాహుల్ కు మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారం జరుగుతోంది. దాన్ని పూడ్చడానికి అయినా ఓ సారి రాహుల్ తో భేటీ కావాలని రేవంత్ అనుకుంటున్నారు. అయితే ఈ సారి కూడా భేటీకి అవకాశం లేదని తెలుస్తోంది. తమ మధ్య గ్యాప్ లేదని, రాహుల్ అపాయింట్ మెంట్ అడగలేదని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా పూర్తి స్థాయిలో మంత్రి పదవుల్ని భర్తీ చేసుకోలేక పోవడం ఆ

పార్టీలో ఉన్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. పాలన పై ప్రభావం పడుతోందన్న అసంతృప్తి వ్యక్తమవుతున్నా హైకమాండ్ ఇదే పద్దతిలో ఉంది.

# ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వండి..!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యం లో పోలింగ్ సిబ్బందిని నియమించు కోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

జీపీలు, ఎంపీపీలు, జడ్పీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఒక్క రోజు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచించింది. ఇప్పటికే హైదరాబాద్ లో ఎస్ఈసీ మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ నిర్వహించింది.

జిల్లాకు పది మంది చొప్పున ట్రైనర్స్ ఆఫ్ ట్రైనర్స్ టీవోటీ, లు శిక్షణకు హాజరయ్యారు వీరు జిల్లాలోని రిటర్నింగ్ అధికారులతో పాటు పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు,

జిల్లా ప్రజా పరిషత్‌ల పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనున్నారు. అంతేకాకుండా, ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర అధికారులు, బాధ్యులను నియమించాలని కోరింది. శిక్షణ పొందిన ట్రైనర్లతో జిల్లా, మండల, గ్రామస్థాయి పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ ద్వారా వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ-మంత్రి రామానాయుడు

**పాలకొల్లు : ఉదయం న్యూస్**



పాలకొల్లులో మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులు శనివారం నాటికి 8వ రోజుకు ఈ తరగతులను మంత్రి రామానాయుడు సందర్శించారు . అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వహకులు పూర్ణ సారధ్యంలో ఉదయం నుంచి ఎస్ జి టి, అన్ని సబ్జెక్టుల నిరుద్యోగ యువతీ యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉమ్మడి బోధన తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా 16 వేల ఉపాధ్యాయ పోస్టులకు భర్తీకి తొలి సంతకం చేశారని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిగానే డీఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరంలో గా. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వంవిఫలం

ఉదయం న్యూస్



రియల్ ఎస్టేట్స్ రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం. గ్రామ కంఠం భూములను వెంటనే రిజిస్ట్రేషన్లు చేయాలి. 257 జీవోను రద్దు చేసి వెంటనే గ్రామపంచాయతీ లేఔట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలి. కొన్ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పార్టిషన్ డీడ్ అవడం లేదు వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అన్సార్ హుస్సేన్. బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబ్నగర్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో ముఖ్యంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో అనేక కొత్త సమస్యలతో సమస్యల నిలయంగా తయారైంది. వివిధ జిల్లాల్లో గ్రామ కంఠం భూములను రిజిస్ట్రేషన్లు చేయక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో మున్సిపాలిటీల్లో ఓనర్ షిప్ సర్టిఫికెట్ కొరకు ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. గ్రామ కంఠం భూములలో దాదాపు సంవత్సరాల తరబడుల నుంచి నివాసం ఉంటున్న వారి అన్నదమ్ములు భూములు పంచుకొని రిజిస్ట్రేషన్ చేసుకుందామంటే రిజిస్ట్రేషన్ అవ్వక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సమాకుర్చడం లో ప్రధాన పాత్ర పోషిస్తున్న రిజిస్ట్రేషన్ శాఖ గ్రామ పంచాయతీ లేఔట్స్ పై విధించిన ఆంక్షలా వల్ల ఎంతో ఆదాయాన్ని కోల్పోతుంది 257 జీవోను వెంటనే రద్దుచేసి గ్రామపంచాయతీలో మిగిలి ఉన్న ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు హెచ్ఎండిఏ మరియు డిటిసిపి వెంచర్లలో పార్టిషన్ డీడ్లు చేయకుండా కొంతమంది రిజిస్టర్లు చాలా ఇబ్బందులు పెడుతున్నారు వాటిని కూడా పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాబట్టి సమస్యలకు వలయంగా మారిన రిజిస్ట్రేషన్ శాఖలో త్వరలోనే మంచి నిర్ణయాలు తీసుకుని రిజిస్ట్రేషన్లు సవ్యంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు ఎంతోమంది నిరుద్యోగులు ఈ రంగంపై ఆశలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం ఈ రంగంపై ప్రత్యేక చొరవ చూపించాలని కోరారు. ముఖ్యమంత్రి వెంటనే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్స్ రంగ%శీ% ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు బాబు నాయక్ సలహాదారులు అహమ్మద్ అలీ , కోర్ కమిటీ సభ్యులు భాను ప్రతాప్ . చికిరాల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి...మోడల్ స్కూల్ అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసాచారి

ఉదయం న్యూస్

ఈరోజు పెబ్బేర్ మోడల్ స్కూల్ %ు% జూనియర్ కళాశాలను అడిషనల్ డెట్కరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ ను పరిశీలించారు.జాతీయ స్థాయిలో క్రికెట్ లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రతిరోజు వేకువ ఝామునే లేచి కఠినమయిన సబెక్ట్ లను సాధన చేయాలని...ఉపాధ్యాయులు ఇచ్చిన ముఖ్యమెట్కన ప్రశ్నలను సాధన చేయాలని సూచించారు. పదో తరగతి,ఇంటర్ లో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు.ప్రిన్సిపాల్ స్టాఫ్ పిల్లల అభివృద్ధికి బాటలు వేయాలని..మోడల్ స్కూల్ ఎన్ రోల్ మెంట్ ను



పెంచడానికి కృషి చేయాలని సూచించారు..ఇంగ్లీష్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థుల సామర్ధ్యాలను పరీక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డెట్కరెక్టర్ దుర్గాప్రసాద్ ,ఎ.ఎ.ఎమ్ ఓ రవికుమార్ ,యం.ఈ.ఓ జయరాములు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.తూర్పింటి.నరేశ్ కుమార్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పదవికి తప్ప ప్రజాసేవకు విరమణ లేదు

ఉదయం న్యూస్ వనపర్తి



ప్రభుత్వ ఉద్యోగులకు వారి పదవికి విరమణ ఉంటుందని వారు చేసే ప్రజాసేవకు మాత్రం విరమణ ఉండదని శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు, గోపాల్పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన రమాకాంత్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్ గారి దంపతులను ఆయన శాలువాలతో సత్కరించారు ప్రశంసించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు పదవి విరమణ పొందిన రమాకాంత్ శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయాలని ఆయన సేవలను తాము ఎల్లవేళలా సద్వినియోగం చేసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు అనంతరం ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రముఖ వైద్యులు భూపేష్, మండల నాయకులు సత్య శీలా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్ధాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్ధాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్ధాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది.

# కుట్టుశిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

ఉదయం న్యూస్ వనపర్తి.

వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలాజీ నగర్ లో గల కుట్టుశిక్షణ కేంద్రాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారుఈ సందర్భంగా ఆయన నిర్వాహకురాలు హసీనాతో శిక్షణ కేంద్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు గతంలో రామానంద తీర్థ స్వచ్ఛంద సంస్థ వారు ఈ కేంద్రంను ఏర్పాటు చేశారని తదనంతరం తామే కొనసాగిస్తూ నేటి వరకు 2 నుంచి 3వేల మంది మహిళలకు కుట్టు శిక్షణను ఇచ్చామని ప్రస్తుతం ఈ



కేంద్రంలో 30 కుట్టుమిషన్లు ఉన్నాయని ఇందులోను ఆత్యాధునికంగా లోడింగ్, కాలర్, కాజా, బటన్, కుట్లను కుట్టేందుకు సైతం మిషన్లు ఉన్నాయని ఆమె తెలిపారు ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు దీటుగా తాము కూడా డ్రస్సులు కుడుతున్నామని తమకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉండేలా చూడాలని వారు ఎమ్మెల్యేని కోరారుఇందుకు సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే కొత్త శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మహిళలకు హామీ ఇచ్చారు

## గంజాయి కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన రాజగోపాలపేట పోలీసులు:

**508 గ్రాముల గంజాయి స్వాధీనం**

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ నిందితుల వివరాలు నాయిని రాజశేఖర్ రెడ్డి, నివాసం అప్పలాయచెరువు గ్రామం, మండలం నంగునూరు.గూగులోతు ప్రవీణ్ నివాసం జేపి తాండ గ్రామం, నంగునూర్ మండలం. రొంపల్లి నరేశ్ నివాసం రంగదాంపల్లి మండలం సిద్దిపేట నాయిని రాంరెడ్డి తండ్రి నివాసం అప్పలాయచెరువు, మండలం నంగునూరు అలకుంట్ల రాకేశ్ నివాసం బద్దిపడగ, మండలం నంగునూరు. గూగులోతు రాజకుమార్ గ్రామం బద్దిపడగ మండలం నంగునూరు 07-02-2025 నాడు మధ్యాహ్నం పై ఆరుగురు వ్యక్తులు రాంపూర్ ఎక్స్ రోడ్ బస్టాండ్ వెనకాల గల ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తున్నారు, తాగుతున్నారని నమ్మదగిన సమాచారము రాగా రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ సిబ్బందితో అక్కడికి వెళ్ళగా ఆ ఆరుగురు వ్యక్తులు గంజాయి పడేస్తూ పారిపోయే ప్రయత్నం



చేయగా వెంబడించి పట్టుకొని వారిని విచారించగా వారిలోని ఇద్దరు వ్యక్తులు నాయిని రాజశేఖర్ రెడ్డి మరియు గుగులోతు ప్రవీణులు గత కొద్ది కాలంగా అసిఫాబాద్ జిల్లా కెరిమేరి మండలం చెందిన రవి మరియు జాదవ్ సందీప్ దగ్గర కేజీకి 10,000 చొప్పున రెండు కిలోలకు 20,000 ఇచ్చి కొనుగోలు చేసి అట్టి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లు చేసి ఒక ప్యాకెట్ 900 రూపాయల చొప్పున మిగతా నలుగురికి అమ్ముతున్న క్రమములో రాజగోపాల్ పేట పోలీసు వెళ్లి పట్టుకోవడం జరిగింది. వారి అందరి దగ్గర మొత్తం 508 గ్రాముల గంజాయిని, రెండు మోటార్ సైకిల్లు, ఐదు సెల్ ఫోన్లు, 3600 డబ్బులను స్వాధీను పరుచుకొనైనది. ఈ మొత్తం 508 గ్రాముల గంజాయి విలువ సుమారు 5400 స్వాధీనం చేసుకొని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూ.గ్రామాలలో మరియు హొటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

## సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు

## మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ

న్యూఢిల్లీ,: రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజీవ్రాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీవ్రాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజీవ్రాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజీవ్రాల్‌ను ఓడించాలని మోదీ టా÷-గ్గ్÷ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజీవ్రాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టా÷-గ్గ్÷ట్ ఫిక్స్ చేసి మరీ కేజీవ్రాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజీవ్రాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేందప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు.

## పిల్లలతో పనులు బయటకు చెప్పితే అంతు చూస్తాం..?

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉదయం న్యూస్**




రాజోలు సాంఘిక సంక్షేమం శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహంఅక్షరాలు రాయవలసిన చేతులతో విద్యార్థుల చేత పెట్టెలు మోయిస్తున్న అధికారులు,ప్రతి పనులు కూడా మాతోనే చేయిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.విషయం బయటకు తెలిస్తే వసతి గృహం నుండీ బయటకు పొంపుతారు అని విద్యార్థుల కు హెచ్చరిక.

## తిరుపతి ముగ్గురు అంతరాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు..?

**తిరుపతి, ఉదయం న్యూస్**








30 లక్షల రూపాయల విలువ చేస్ బంగారు ఆభరణాలు స్వాధీనం నిందితుల నుంచి ఒక కారు రెండు మోటారు సైకిళ్ల స్వాధీనం.తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు
ఒంటరి మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడే ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశాం.డిసెంబర్ 20వతేదీ మున్సిపల్ ఉద్యోగస్తులమని చెప్పి కేశవాయనిగుంటలో ఒక మహిళ ఇంట్లోకి చొరబడి నిందితులు దొంగతనానికి పాల్పడ్డారు. చోరీ చేసిన మొత్తాన్ని రికవరీ చేశాంఅనుమానితులు ఇంటికి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలిఒంటరి మహిళలు జాగ్రత్తగా ఉండండి.

# గృహ హింస కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు




**కుటుంబ సభ్యులందరినీ కేసుల్లోకి లాగొద్దన్న ధర్మాసనంవరకట్న వేధింపుల కేసులో అత్త చెల్లెలు, ఆమె కుమారుడిపైనా కేసు**

**నిర్దిష్ట ఆధారాలు లేకుండా మూకుమ్మడిగా అందరినీ ఈ కేసుల్లో ఇరికించడం తగదని సూచన**

**ఇరుగు పొరుగు వారిని కూడా కేసుల్లో ఇరికించాలన్న ధోరణి పెరిగిపోతోందని ఆందోళన**

**ఇది కుటుంబ వ్యవస్థను, బంధాలను దెబ్బతీస్తుందన్న ధర్మాసనం**

**అత్త చెల్లెలు, ఆమె కుమారుడిపై కేసు కొట్టివేత**

న్యూ ఢిల్లీ :- గృహ హింస కేసుల్లో నిందితుడి కుటుంబ సభ్యులందరినీ భాగస్వామ్యం చేయడం తగదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇలాంటి కేసుల్లో నిందితుడి కుటుంబ సభ్యులను, ఇరుగుపొరుగు వారిని ఇరికించాలనే ధోరణి పెరుగుతోందని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. తనకు అండగా నిలవలేదనో, భౌతిక దాడి జరుగుతుంటే అడ్డుకోకుండా చూస్తూ ఉన్నారన్న కోపంతోనో ఇలాంటి కేసుల్లో వారిని కూడా ఇరికిస్తున్నారని గెడ్డం ఝాన్సీ వర్సెస్ తెలంగాణ రాష్ట్రం కేసులో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. వరకట్న వేధింపుల కేసులో భర్త, ఆయన కుటుంబ సభ్యులతోపాటు అత్త చెల్లెలు, ఆమె కుమారుడిని కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. అత్త చెల్లెలు, ఆమె కుమారుడిపై కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టులోని ఏకసభ్య ధర్మాసనం నిరాకరించింది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారించిన న్యాయస్థానం.. వారు కూడా వేధింపులకు పాల్పడ్డారని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని అత్త చెల్లెలు, ఆమె కుమారుడి (పిటిషనర్)పై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేస్తూ, పై వ్యాఖ్యలు చేసింది. అయితే, ఈ కేసులో ప్రధాన నిందితుడైన బాధితురాలి భర్తపై మాత్రం భువనగిరి ట్రయల్ కోర్టు విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. నిర్దిష్టమైన ఆరోపణలు లేకుండా నిందితుడి కుటుంబ సభ్యులందరినీ మూకుమ్మడిగా కేసుల్లో భాగస్వామ్యం చేయడం తగదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కాబట్టి ఇలాంటి కేసుల్లో ఫిర్యాదులు, అభియోగాలు కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై నిర్దిష్టంగా ఉంటేనే వారిపై విచారణ జరపాలని పేర్కొంది. అంతే తప్ప కుటుంబ సభ్యులందరినీ మూకుమ్మడిగా ఇరికించడమంటే గృహ హింస చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని స్పష్టం చేసింది. నిరాధార ఆరోపణలు కుటుంబ వ్యవస్థ, బంధాలు, అనుబంధాలను దెబ్బతీస్తాయని సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది.

## ఊరినే తాకట్టు పెట్టిన వ్యక్తుల కు రిమాండ్ విధించిన కోర్టు...

**ప్రకాశం :- ఉదయం న్యూస్**



పుల్లల చెరువు గ్రామాన్నే తన పేరుతో ఆన్లైన్ చేయించుకొని బ్యాంకులో తాకట్టు పెట్టి ఋణం పొందిన ఇద్దరు వ్యక్తుల పై కేసు
నమోదైంది. పుల్లలచెరువు మండలం సిద్దెనపాలెం గ్రామ నంబర్ 296లో 8 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లతో ఆన్లైన్ చేసుకొని
బ్యాంకు లోను పొందిన గ్రామానికీ చెందిన ఇద్దరు వ్యక్తులు గడ్డం సుబ్బయ్య, రామకోటయ్య గ్రామస్థులు ఫిర్యాదుతో కేసు నమోదు కాగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్టు తెలిపిన ఎస్ఐ సంపత్ కుమార్....

# దస్తగిరికి బెదిరింపులతో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు ?

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షుల్ని ప్రభావితం చేయకూడదన్న షరతు మీద అవినాష్ రెడ్డికి బెయిల్ మంజూరు అయింది. అయితే అసలు కేసునే తారుమారు చేసేందుకు ప్రయత్నించారని తాజాగా వెల్లడి అవుతోంది. దస్తగిరిపై పలు కేసులు పెట్టిన పోలీసులు జైల్లో పెట్టారు. ఆ సమయంలో ఆయనను దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు బెదిరించారు. ఈ విషయంపై కోర్టును ఆశ్రయించాడు దస్తగిరి. 2023 అక్టోబర్ కడప సెంట్రల్ జైల్లో ఉన్న సమయంలో దస్తగిరిని ప్రలోభాలకు గురి చేసి బెదిరించడంపై ఇప్పుడు పోలీసులు మొత్తం వ్యవహారాన్ని వెలుగులోకి తేనున్నారు.శివశంకర్ రెడ్డికుమారుడు దేవిరెడ్డి చైతన్య రెడ్డి తో అప్పటి జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ ను ప్రశ్నించనున్నారు. అప్రూవర్ గా మారిన దస్తగిరిని రివర్స్ అవ్వాలని సీబీఐపైనే ఎదురు కేసులు పెట్టాలని కడప సెంట్రల్ జైల్లో దస్తగిరికి 20 కోట్లు ఇస్తామంటూ ప్రలోభపెట్టిన చైతన్య రెడ్డి వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే చైతన్యరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా తెల్సోతంది. సిఐ ఈశ్వరయ్య, డిఎస్పీ నాగరాజు లను కూడా ప్రశ్నించనున్నారు. ఈ అంశంపై పోలీసుల నివేదిక .. అవినాష్ రెడ్డి. బెయిల్ రద్దు పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణకు వచ్చినప్పుడు సమర్పించే అవకాశం ఉంది.వివేకా హత్య కేసు తేలడం లేదు. ప్రస్తుతం న్యాయపరమైన అంశాల్లో ఇరుక్కుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన విచారణ గడువు ముగిసింది. దాన్ని పొడిగించలేదు. కానీ పిటీషన్లు మాత్రం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. దస్తగిరిని బెదిరించిన కేసులో ఇతర వివరాలను బయట లాగి.. మొత్తంగా కేసులో కదలిక తీసుకు రావడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఒక మహిళపై దాడికి పాల్పడిన హెడ్ కానిస్టేబుల్ సోమ్లా నాయక్ పై చర్యలు ఎక్కడ

**దాడి జరిగి వారం రోజులు అవుతున్న పట్టించుకోని పోలీస్ యంత్రాంగం**

**ఉదయం న్యూస్ :దేవనకొండ**



దేవనకొండ మండలంలోని స్థానిక మహిళ బోయ సరోజ ఇంటిపై కౌతాళం మండలంలోని విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ దాడి చేసి దాదాపుగా ఎనిమిది రోజులు కావస్తుంది దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆమె ఫిర్యాదు పై స్పందించని పోలీసులు ఈ విషయంపై ఆమె మీడియా ముందుకు వచ్చి ఇలా వివరణ ఇచ్చారు బోయ సరోజ అను నాపై నేను ఒంటరిగా ఉన్న సమయం చూసి హెడ్ కానిస్టేబుల్ సోమల నాయక్ వారి అనుచరులతో మంకీ క్యాప్ పెట్టుకొని మా ఇంటిలోకి చొరబడి నాపై కత్తి పెట్టి అలాగే నాతో పాటు నా కొడుకు ను పై కత్తి పెట్టి మిమ్మల్ని చంపుతామని బెదిరిస్తూ నా దగ్గర ఉన్న లక్ష రూపాయలు క్యాష్ 10 తులాల చైన్ లాక్కొని అలాగే నా బీరువాలో ఉన్న చెక్కుబుక్కులు తీసుకొని చెక్కుపై సంతకం పెట్టకపోతే నీ కొడుకుని చంపుతామని బెదిరిస్తూ బలవంతంగా సైన్ చేపించుకున్నారు.ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా ఇంతవరకు నాకు న్యాయం జరగలేదు దీనిపై నేను కర్నూలు జిల్లా ఎస్పీ ని కూడా కలిసిన ప్రయోజనం లేకుండా పోతుంది ఇలా అయితే సామాన్య ప్రజలు ఎలా బ్రతకగలరు అని ఆమె కోరారు నాపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేయాలని దేవనకొండ సిఐ గారిని కోరారు లేకపోతే కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట నేను ఆత్మహత్య కైనా వెనుకాడనని ఆమె మాట్లాడారు అలాగే సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల వేడుకలో భారీగా మహిళా సంఘాలతో కలిసి ధర్నా చేపడతామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆరా తీసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన దేవస్థాన ఈవో**

**బ్రహ్మోత్సవాలకు సన్నద్ధతపై ఈ నెల 10 వ తేదీ మంత్రుల కమిటీ సమీక్షా సమావేశం**

**అమరావతి :ఉదయం ప్రతినిధి**



-శ్రీశైలంలో అత్యంత వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆలయ అధికారులను ఆదేశించారు. నేడు సచివాలయంలోని ఆర్ , బీ శాఖా మంత్రి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ పండితులు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీశైలంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీశైలంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈ నెల 10 వ తేదీన శ్రీశైలం ఆలయ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంత్రుల కమిటీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరగనుంది.. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఆలయ ఈవోని మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా మంత్రికి శ్రీశైల మల్లిఖార్జున స్వామి %-% భ్రమరాంబ అమ్మవార్ల ప్రతిమను, ఆలయ డైరీ, క్యాలండర్ ను ఈవో అందజేయడం జరిగింది.. మంత్రికి స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ పండితులు వేదాశీర్వచరం అందజేయడం జరిగింది.

# ఢిల్లీకి రాజు ఎవరు..?

**న్యూ ఢిల్లీ, ఉదయం న్యూస్**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోతుంది. భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించింది. సుమారు 27 ఏళ్ల తర్వాత దేశరాజధాని ఢిల్లీలో కమలం జెండా ఎగిరింది. బీజేపీ సర్కారు గద్దెనెక్కబోతోంది.
అయితే, ఇప్పుడు సీఎం రేస్ లో ఎవరు ఉన్నారనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.
పర్వేష్ వర్మ. ఢిల్లీ బీజేపీలో ముఖ్యమైన నేత. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ ను ఓడించారు. న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 3వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. పర్వేష్ వర్మ.. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. కేజ్రీవాల్ ను ఓడించడం అనేది ఆయనకు ప్లస్ పాయింట్ గా మారుతుంది.
మాజీ ఎంపీ రమేష్ బిధూరీ. ఆయన ఆప్ సీఎం అతిషీ మీద పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయనకు గట్టి పట్టు ఉంది. గుజ్జర్ సామాజికవర్గాన్ని ప్రభావితం చేయగల నేత. ఓడైనా ఓపెన్ గా మాట్లాడ తారు. జనాల్లో ఉంటారనే పేరు ఉండడం ఆయనకు ప్లస్. ఓడిపోయినా సరే సీఎంను చేద్దామని బీజేపీ హైకమాండ్ భావిస్తే ఆయనకు కలిసొస్తుంది.
బన్సూరీ స్వరాజ్. ఆమె కేంద్ర మాజీ మంత్రి, ఢిల్లీ మాజీ సీఎం దివంగత సుష్మా స్వరాజ్ కూతురు. ఫస్ట్ టైమ్ ఎంపీ. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో న్యూఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. సుష్మా స్వరాజ్ కూతురు అనే ప్లస్ పాయింట్ ఉండడం వల్ల ఆమె కూడా రేస్ లో ఉండొచ్చు.
కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా రేస్ లో కి వచ్చే అవకాశం ఉంది. 2014 నుంచి 2024 వరకు ఆమె కేంద్రమంత్రిగా చక్రం తిప్పారు. బీజేపీ హైకమాండ్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అమేథీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ చేతిలో ఓడిపోయారు.
ఇక మరో లీడర్ దుష్యంత్ గౌతమ్. బీజేపీ జాతీయ కార్యదర్శి. కరోల్ బాగ్ నుంచి పోటీ చేశారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉంది. రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. దళితుడు. ఈ ఈక్వేషన్స్ అన్నీ కలసి వస్తే ఆయన లక్కీగా సీఎం అయ్యే అవకాశాలు లేకపోలేదు.
బీజేపీలో పేరున్న మరో ఎంపీ మనోజ్ తివారీ పేరు కూడా పరిశీలనలోకి రావొచ్చు. 2014 నుంచి ఆయన ఈశాన్య ఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుస్తున్నారు. ఆయన ఢిల్లీ బీజేపీ అధ్యక్షు డిగా ఉన్న సమయంలోనే 2017లో మున్సిపల్ కార్పొ రేషన్ ఆఫ్ ఢిల్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథం వైపు నడిపారు.
పూర్వాంచలీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన్ను ఎంపిక చేసే అవకాశాలు లేకపోలేదు.

## పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులను మార్చి మాసం చివరకల్లా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



శనివారం సమికృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న పనులపైన పంచాయతీ రాజ్, డిఆర్డిఓ శాఖల అధికారులతో సమీక్షా జిల్లా కలెక్టర్ నిర్వహించారు.
ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ మరియు పాఠశాలలలో మరుగుదొడ్లు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణం పనులు జిల్లాలో వర్షాభావాల వలన మట్టి రోడ్ లో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను గుర్తించి మొదటి ప్రాధాన్యత గా పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్ పనులు గుర్తించివి ఒక వారంలోపు ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఇది వరకు పూర్తనా పనులకు ఎఫ్ టి ఓ జెనరేట్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే డిఆర్డిఓ అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ మరియు పాఠశాల లో చేపడుతున్న మరుగుదొడ్లు నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలి. కొన్ని గ్రామాల్లో కాంట్రాక్టర్
కొరత లేదా ఎక్కువ మంది ఆశవాయులు ఉన్న యెడల ఎన్ఆర్ఈ జీఎస్ మార్గదర్శకాలు ప్రకారం గ్రామ సభలు నిర్వహించి తీర్మానం ప్రకారం స్థానిక కాంట్రాక్టర్ లకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ చరిత్ర తిరగరాసిన నరేంద్ర మోడీ:

**న్యూ ఢిల్లీ, ఉదయం న్యూస్**



ఢిల్లీ ఎన్నికల ఫలితాల మధ్య బిజెపి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో బీజేపీ ఢిల్లీకి వస్తుంది అనే కొత్త పోస్టర్ ను షేర్ చేసింది, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని ఢిల్లీలోని పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి ప్రసంగిస్తారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ బీజేపీ ఘన విజయం సాధించింది. 12 ఏళ్ల ఆమ్ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారు.
తాజా సమాచారం మేరకు 70 అసెంబ్లీ స్థానాలకు గాను 47 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ బీజేపీ 23 స్థానాల్లో ఆమ్ఆద్మీ పార్టీ ఏపీపీ అభ్యర్థులు లీడ్లో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 47 శాతం ఓట్ షేర్ సాధించి అగ్ర స్థానంలో నిలిచింది. ఆప్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం గట్టిగానే పని చేసింది. ఎన్నడూ లేనివిధంగా బీజేపీ కి దళిత, ఓబీసీ ఓటర్లు మద్దతు లభించింది. మరోవైపు ఆమ్ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ లు విడివిడిగా పోటీ చేయడం వల్ల బీజేపీ లాభ పడిందని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రా యాలను వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీలో మంత్రులకు ర్యాంకులు..

ఎన్ఎండీ ఫరూఖ్ – మైనార్టీ, న్యాయ శాఖల మంత్రి
కందుల దుర్గేష్ – పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి
కొండపల్లి శ్రీనివాస్ – ఎమ్ఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎమ్పవర్మెంట్ శాఖల మంత్రి
నాదెండ్ల మనోహర్ – ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి
డోలా బాలవీరాంజనేయస్వామి – సాంఘిక సంక్షేమం, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ శాఖల మంత్రి
నారా చంద్రబాబు నాయుడు – ముఖ్యమంత్రి
సత్యకుమార్ – ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ మంత్రి
నారా లోకేష్ – ఐటీ, మానవవనరుల శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖల మంత్రి
బీసీ జనార్ధన్‌రెడ్డి – రహదారులు, భవనాల శాఖ మంత్రి
పవన్ కళ్యాణ్ – డిప్యూటీ సీఎం
సవిత – బీసీ సంక్షేమం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి
కొల్లు రవీంద్ర – గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి
గొట్టిపాటి రవికుమార్ – విద్యుత్ శాఖ మంత్రి
నారాయణ – మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి
టీజీ భరత్ – పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి
ఆనం రామనారాయణరెడ్డి – దేవాదాయ శాఖ మంత్రి
కింజరాపు అచ్చెన్నాయుడు – వ్యవసాయం, సహకారశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖలు
మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి – రవాణా, యువజన సర్వీసులు, క్రీడలు
గుమ్మడి సంధ్యారాణి –స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ
వంగలపూడి అనిత – హోం శాఖ
అనగాని సత్యప్రసాద్ – రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖలు
నిమ్మల రామానాయుడు – జలవనరుల అభివృద్ధి శాఖలు
కొలుసు పార్థసారధి – గృహ నిర్మాణం, I&PR శాఖలు
పయ్యావుల కేశవ్ – ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల శాఖలు
వాసంశెట్టి సుభాష్ – కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్



పనితీరు, ఫైల్స్ క్లియరెన్స్ ఆధారంగా ఏపీ ప్రభుత్వం.. మంత్రులకు ర్యాంకులు విడుదల చేసింది. అయితే ఈ మంత్రుల జాబితాలో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలవగా.. ఆఖరి ప్లేస్‌లో మంత్రి వాసంశెట్టి సుభాష్ నిలిచారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రివర్గంలో కీలకమైన పవన్ కళ్యాణ్, నారా లోకేష్, వంగలపూడి అనిత ఏ స్థానాల్లో ఉన్నారంటే?

ఇవాళ జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక విషయాలు వెల్లడించారు. మంత్రుల పనితీరు ఆధారంగా వారికి ర్యాంకులు కేటాయించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ నెలఖారు వరకు.. మంత్రుల వద్దకు వచ్చిన దస్త్రాలను క్లియర్ చేయడం ఆధారంగా వారికి ర్యాంకులు ఇచ్చారు. ఈ ర్యాంకుల్లో మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలిచారు. ఇక చిట్ట చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదో స్థానంలో ఉండగా.. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత 20వ స్థానంలో నిలిచారు. ఇక మంత్ర నారా లోకేష్ 8వ స్థానంలో ఉన్నట్లు ఈ లిస్ట్ చెబుతోంది. మంత్రులు తమ వద్దకు వచ్చిన దస్త్రాలను వేగంగా క్లియర్ చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. డిసెంబరు వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో పనితీరును ఆధారంగా ఈ ర్యాంకులు ఇచ్చినట్లు మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇక ఈ లిస్ట్‌లో తాను 6వ స్థానంలో ఉన్నట్టు సీఎం స్పష్టం చేశారు. దస్త్రాల క్లియరెన్స్‌లో మొదటి నుంచి చివరివరకు వరుసగా మంత్రుల పేర్లు వారి శాఖలు కింద ఇవ్వడం జరిగింది.

## వైసీపీకి రాజీనామాలపై జగన్ స్పందన



విజయసాయిరెడ్డి రాజీనామాపై మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి అయినా.. ఎవరైనా పార్టీని వీడి వెళ్లేవారు ఒక విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. భయపడి, లొంగి.. వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, నమ్మకం ముఖ్యమని తేల్చి చెప్పారు. అదే సమయంలో ఇవాళ వైసీపీ ఉందంటే.. అది నాయకుల వల్ల కాదని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

వైసీపీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి.. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఇటీవల సంచలన ప్రకటన చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఎంపీ పదవితోపాటు.. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాను ఏ పార్టీలో చేరడం లేదని తేల్చి చెప్పిన విజయసాయిరెడ్డి.. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తానని చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. ఈ క్రమంలోనే తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. పార్టీ అధికారంలో ఉన్నపుడు ఉండి.. అధికారం పోయిన తర్వాత రాజీనామా చేయడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి మాత్రమే కాకుండా.. ఇప్పటివరకు పార్టీని వీడినవారు.. వీడాలి అనుకునేవారికి వైఎస్ జగన్ కీలక విషయాలు చెప్పారు.

వ్యక్తిత్వం, విశ్వాసం అనేవి రాజకీయాల్లో చాలా ముఖ్యమని వైఎస్ జగన్ తెలిపారు. ప్రలోభాలకు లొంగి.. లేదంటే భయపడి.. వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా అని ప్రశ్నించారు. అయితే ఇది ఒక్క విజయసాయిరెడ్డికి మాత్రమే కాదని.. అధికారం పోయిన తర్వాత గత కొన్ని నెలలుగా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందని జగన్ స్పష్టం చేశారు. ఇంకా ఒకరో.. ఇద్దరో వైసీపీ నుంచి వెళ్లిపోయే వాళ్లు ఉంటే వాళ్లకైనా ఇదే వర్తిస్తుందని కుండబద్ధలు కొట్టినట్లు చెప్పారు. వైసీపీ పార్టీ ఇవాళ.. ఉంది అంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు.

వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి అంశాన్ని ప్రస్తావించారు. వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని తెలిపారు. 5 ఏళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుందని.. అందుకే విశ్వసనీయత ముఖ్యమని పదే పదే గుర్తు చేశారు. వైసీపీ రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదు అవుతున్న కేసులపైనా ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలపై చంద్రబాబు ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా మద్యం విషయంలో కూడా మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని జగన్ ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి అని.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం.. వారిపై కేసులు పెట్టడం ద్వారా తమ పార్టీని, పార్టీ నేతలు ఇబ్బంది పెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తోందరని జగన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

### పథకాలకు ముహూర్తం ఫిక్స్..



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. ఈ క్రమంలోనే ఏపీ వాసులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా వంటి పథకాలను అమలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని.. ఇందుకోసం వచ్చే 3 నెలల పాటు అంతా కలిసి జనంలోకి వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం వెల్లడించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో ఇవాళ భేటీ అయిన ఏపీ కేబినెట్ మొత్తం 21 అంశాలకు ఆమోద ముద్ర వేసింది. ఏప్రిల్ నెల నుంచే ఏపీలో మత్స్యకార భరోసా అమలు చేయాలని ఏపీ మంత్రి వర్గం నిర్ణయించింది. మరోవైపు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయం చీసుకుంది. మరోవైపు.. అన్నదాత సుఖీభవ పథకం కోసం విధివిధానాలు రూపొందించాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

వచ్చే 3 నెలల పాటు జనంలోకి వెళ్లాలని.. మంత్రులకు సూచించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని హితవు పలికారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యత మొత్తం మంత్రులే తీసుకోవాలని వెల్లడించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల మార్జిన్‌ను భారీగా పెంచుతూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 10.5 శాతం ఉన్న లిక్కర్ షాపుల మార్జిన్‌ను 14 శాతానికి పెంచేందుకు ఏపీ మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

ఇదే సమయంలో ఎంఎస్ఎంఈ, ఎంఈడీపీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, టెక్స్‌టైల్ అండ్ గార్మెంట్స్ పాలసీల్లో పలు సవరణలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామిక వేత్తలకు చేయూతను అందించేలా విధానాల్లో సవరణలకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ఇలాంటి వారికి విద్యుత్ సహా పలు విభాగాల్లో ప్రత్యేక రాయితీలు, అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆమోదం తెలిపిన దాదాపు రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

మరోవైపు.. రాష్ట్రంలో 2014–2019 మధ్య చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ అధికారంలో ఉండగా చేపట్టిన నీరు–చెట్టు పనులకు సంబంధించి ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న బిల్లులకు మంత్రివర్గం మోక్షం కల్పించింది. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద నిర్మించే ఇళ్లకు కొత్త టెండర్లు పిలిచే అంశంపైనా మంత్రివర్గంలో చర్చ జరిపారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పోటు కార్మికులకు సంబంధించిన 15 పోస్టులను సూపర్‌వైజర్ స్థాయికి పెంచేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి జిల్లా తమ్మినపట్నం.. కొత్తపట్నంలో చెన్నై–బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి పరిహారం కింద ఒక్కో ఎకరానికి రూ.8 లక్షల చొప్పున దాదాపు రూ.79 కోట్లు చెల్లించేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

## ఎన్నికలప్పుడు మొత్తుకున్నా వినలేదు..ఆ డబ్బులెక్కడ...



ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి తొమ్మిది నెలల పాలనలో చేసిన విధ్వంసాలు అన్నీ ఇన్నీ కావన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీల పేరుతో ఊదర గొట్టిన చంద్రబాబు.. ఆ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కూటమి 9 నెలలో పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పులపాలైందని.. తనలా చంద్రబాబు పథకాలకు బటన్ ఎందుకు నొక్కలేకపోతున్నారని ప్రశ్నించారు.

'బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీ' కాస్త 9 నెలల తర్వాత 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ'గా మారిందని ఎద్దేవా చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎష్ జగన్. ఈ తొమ్మిది నెలలలో కూటమి ప్రభుత్వం అప్పుల్లో రికార్డ్ బద్దలు కొట్టిందని.. ఏకంగా 80 వేల కోట్లు అప్పు తెచ్చిందని.. అమరావతి నిర్మాణం పేరుతో మరో రూ.52 వేల కోట్ల అప్పులు చేయబోతోందని ధ్వజమెత్తారు. ఈ 9 నెలల కాలంలో మొత్తం అప్పులు రూ.1.45 లక్షల కోట్లకుపైనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పథకాలు అమలు చేయడం లేదని.. అలాంటప్పుడు ఈ రూ.1.45 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. బటన్ నొక్కడం పెద్ద పనా.. ముసలోళ్లు కూడా బటన్ నొక్కుతారంటూ మాట్లాడిన చంద్రబాబు ఈ తొమ్మిది నెలల్లో ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు జగన్. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఇంటింటా ప్రచారం చేశారని.. 'నీకు రూ.రూ. 15వేలు, నీకు రూ.15వేలు' అంటూ గొప్పలు చెప్పి హామీలపై ఇంటింటికీ బాండ్లు కూడా ఇచ్చారన్నారు. ఒకవేళ ఈ హామీలను అమలు చేయకపోతే చొక్కా పట్టుకుని నిలదీయమన్నారని.. మరి ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, బాండ్ల ఏమయ్యాయో చెప్పాలన్నారు. కొత్త ఉద్యోగాలు ఇచ్చింది లేదు కానీ ఉన్న ఉద్యోగాలు పీకేశారని మండిపడ్డారు జగన్. 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు, మద్యం షాపుల్లో పనిచేసే 18 వేల మంది ఉద్యోగుల్ని తొలగించారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను కూడా కుదిం చేస్తున్నారన్నారు. ఐఆర్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగు లను మోసం చేశారని.. పీఆర్సీ చైర్మన్‌తో బలవంతంగా రాజీనామా చేయించారన్నారు జగన్. ఉద్యోగులకు మూడు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉద్యోగ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏ నెల ఒకటో తారీఖు జీతాలిస్తున్నారో చెప్పాలని.. ఇది ఆర్థిక విధ్వంసం అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నాలుగు పోర్టులు ప్రారంభించామని.. పది పిషింగ్ హార్బర్‌ల నిర్మాణం కూడా చేపట్టామన్నారు జగన్.. వాటిని ఇప్పుడు ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని.. కూటమి అధికారంలోకి వచ్చాక ఆస్తులన్నింటిని అమ్మేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీకి సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖలు రాస్తున్నారని.. చంద్రబాబు దృష్టిలో సంపద సృష్టి అంటే.. తన ఆస్తులు, తన వాళ్ల ఆస్తులు పెంచుకోవడమేనన్నారు. రాష్ట్రంలోఇసుక స్కాంలు జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వ హయాంలో కంటే డబుల్ రేట్లకు ఇసుక అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మద్యం షాపులు ప్రైవేట్ పరంచేశారన్నారు. ఇసుక, మద్యం, ఫ్లై యాష్.. ఇలా అన్ని మాఫియాలేనన్నారు. ప్రతీ నియోజక వర్గంలో.. మండలంలో, గ్రామంలో పేకాట క్లబ్‌లు నడిపిస్తున్నారని మండిపడ్డారు.

పెద్ద బాబు, చిన్నబాబు ఆధ్వర్యంలోనే ఇవన్నీ నడుస్తున్నాయ న్నారు. ప్రభుత్వ ఆదాయం తగ్గుతుంటే.. చంద్రబాబు ఆదాయం పెరుగుతోందన్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టే సంపద సృష్టి జరగడం లేదని.. రాష్ట్ర ఆదాయం ఆవిరి అవుతోందన్నారు మాజీ ముఖ్యమంత్రి. ఇన్ని జరుగుతున్నా.. చంద్రబాబును ఎవరూ ప్రశ్నించడం లేదన్నారు. ప్రశ్నించేవారిని వేధిస్తున్నారని..


సంపాదించే మార్గం ఉంటే తన చెవిలో చెప్పమని చంద్రబాబు అంటున్నారని సెటైర్లు పేల్చారు. చంద్రబాబు మోసాల్లో పీహెచ్‌డీ చేశారని.. నటనలోనూ మేటి అన్నారు. నటనలో బాబుకి అవార్డు ఇవ్వాల్సిందేన ని.. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమేనన్నారు. తప్పుడు ప్రచారం చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని.. దావోస్ పర్యటనలకు వెళ్లి అబద్ధాలు చెప్పారన్నారు. చంద్ర బాబు కేంద్ర బడ్జెట్‌లో ఏం సాధించారని ప్రశ్నించా రు.. చంద్రబాబు పలుకుబడి ఏపాటిదో ఇక్కడే అర్థమవుతోందన్నారు. బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు.

## రూ.5కే కిలో చికెన్.. కండిషన్ ఉందండోయ్

కేజీ చికెన్ కేవలం రూ.5కే.. మంచి ఆఫర్ రండి బాబూ రండి అంటూ ఓ షాపు యజమాని మైక్ పెట్టి అనౌన్స్ చేస్తున్నారు. ఇంకేముందు జనాలు రూ.5కే చికెన్ అనగానే షాపుకు క్యూ కట్టారు.. రూ.5 ఇచ్చి చికెన్ తీసుకెళ్తున్నారు. కాకపోతే అక్కడ చిన్న కండిషన్ ఉంది.. అదేం టంటే.. కేజీ చికెన్ కావాలంటే రూ..5 నోటు తీసుకెళ్లాల్సి ఉంటుంది. రూ.5కే కిలో చికెన్ ఏంటని షాకవుతున్నారా.. మీరు వింటున్నది నిజమే. కేవలం రూ.5 ఇస్తే చాలు కేజీ చికెన్ ఇస్తామని ఆఫర్ ప్రకటించారు.. కాకపోతే చిన్న కండిషన్ అప్లై అంటున్నారు షాపు యజమాని. ఇంతకీ కండిషన్ ఏంటి?.. రూ.5కే చికెన్ ఎందుకు ఇస్తున్నారో తెలిస్తే కాస్త వెరైటీగా అనిపిస్తోంది. విజయనగరం జిల్లా రాజాంలో ఓ చికెన్ షాపు యజమాని ప్రకటించిన ఈ ఆఫర్ గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజాంలో ఎంఆర్ చికెన్ షాపును నిర్వహిస్తున్న యజమాని మాంసం ప్రియులకు అదిరిపోయే ఆఫర్ ప్రకటించారు. తన షాపుకు కూడా బిజినెస్ ప్రమోషన్ కోసం ప్లాన్ చేశారు.రూ.5కే కిలో చికెన్ ఇస్తామని ప్రకటించారు.. కాకపోతే చిన్న కండిషన్ ఉంది. కేజీ చికెన్ కావాలంటే.. 5 రూపాయల నోటు తీసుకెళ్లాల్సి ఉంటుంది. వెంటనే ఆ ఆలోచనను అమలు చేసి కస్టర్మలకు బంపరాఫర్ ప్రకటించా రు. రూ.5కే కిలో చికెన్ అంటూ ప్రశ్నించారు. ఎంఆర్ చికెన్ షాపు యజమాని.. మైక్ పెట్టి మరీ రూ.5 నోటుకి కిలో చికెన్ ఇస్తామని అనౌన్స్ చేశారు. ఇంకేముంది జనాలు షాపు దగ్గరకు క్యూ కట్టారు.. చాలామంది రూ.5 నోటు ఇచ్చి కేజీ చికెన్ పట్టుకెళ్లారు. అంతేకాదం డోయ్ ఎంఆర్ చికెన్ షాపు యజమానికి దేశభక్తి కూడా ఎక్కువే.. తన షాపులో దేశంలోని ప్రముఖుల ఫోటోలను కూడా ఏర్పాటు చేశారు. తన షాపులో ఐదుగురికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంకేం రాజాంవాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి.. రూ.5 నోటు ఇచ్చి కేజీ చికెన్ తీసుకెళ్లండి. మరి రూ.5కే చికెన్ షాపు యజమానికి లాభాల ఉండవు.. అసలే మార్కెట్‌లో కేజీ చికెన్ ధర రూ.240 వరకు నడుస్తోంది. మరి ఇలాంటప్పుడు ఈయన ఏ ధైర్యంతో ఆఫర్ పెట్టారని పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మహిళల కోసం ఉపాసన గొప్ప నిర్ణయం..

టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ సతీమని ఉపాసన కీలక నిర్ణయం తీసుకున్నారు. తన తాత అపోలో ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి 93వ జన్మదినాన్ని పురస్కరించుకుని అపోలో సంస్థల వైస్ ఛైర్మన్, రామ్‌చరణ్ సతీమణి ఉపాసన ఫౌండేషన్ తరపున ఏపీలో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ సతీమణి ఉపాసన. తన తాత పుట్టిన రోజు సందర్భంగా పెద్ద మనసుతో కీలక ప్రకటన చేశారు.



రామ్‌చరణ్ బాబాయి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ప్రకటించారు. అపోలో సంస్థల ఉపాధ్యక్షురాలి హోదాలో.. ఉపాసన తన తాత, అపోలో హాస్పిటల్స్ అధినేత ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తాత ప్రతాప్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ట్వీట్ చేశారు. అపోలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలను సమూలంగా మార్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చారు.ఈ సమాజం కోసం ఒక గొప్ప అడుగు ముందుకు వేస్తున్నామన్నారు.. రాష్ట్రంలోని 109 అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు కల్పిస్తామని ప్రకటించారు. ముందుగా పిఠాపురంలో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని.. రాష్ట్రవ్యాప్తంగా పిల్లలు, మహిళలకు మెరుగైన వైద్య సేవలు, పౌష్టికాహారం అందించడమే తమ ఫౌండేషన్ లక్ష్యం అన్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి సంబంధించి త్వరలోనే ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి విధానాలను రూపొందిస్తామని చెప్పారు. ఏపీలో చేపట్టబోయే ఈ కార్యక్రమానికిఅపోలో హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు చెందిన సీఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు.'గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అనంతరం మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం.. ప్రసూతి, శిశు మరణాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం. మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తాం. ఇది ప్రారంభం మాత్రమే.. త్వరలోనే 109 అంగన్‌వాడీ భవనాలు పునరుద్ధరిస్తాం' అంటూ ట్వీట్ చేశారు.

## ట్రంప్‌కు కేఏ పాల్ వార్నింగ్..!



అక్రమ వలసదారులను భారత్‌కు తరలించిన నేపథ్యంలో.. వారి కాళ్లు చేతులు కట్టేసి తీసుకురావటంపై కేఏ పాల్ సీరియస్ అయ్యారు. వాళ్లేమైనా ఉగ్రవాదులా.. రేపిస్టులా అని ప్రశ్నించారు. భారతీయుల కోసం తాను ఏమైనా చేస్తానని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే.. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అమెరికా పర్యటన రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలపైనో.. రాజకీయ పార్టీల నేతలపైనో విమర్శలు చేసే కేఏ పాల్.. ఈసారి ఏకంగా అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం కామెంట్లతో ఆగకుండా వార్నింగ్ కూడా ఇచ్చారు. తాను భారతీయుల కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎవరితో పెట్టుకున్నా భారతీయులతో పెట్టుకోవద్దని ట్రంప్‌కి వార్నింగ్ ఇచ్చారు. ట్రంప్ తనకు స్నేహితుడు కాబట్టి.. ముందుగా సూచన చేస్తున్నానని కేఏ పాల్ చెప్పుకొచ్చారు. విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత దేశ పౌరులకు ట్రంప్ బేడీలు వేస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారని కేఏ పాల్ ప్రశ్నించారు. ఒకప్పుడు నరేంద్ర మోదీని తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు తెగ పొగుడుతున్నాడని కేఏ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతుంటే మన ఎంపీలు ఏం చేస్తున్నారని పాల్ ఫైర్ అయ్యారు. అమెరికాలో ఇబ్బందులు పడుతున్న భారతీయులంతా కేఏ పాల్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని.. అమెరికాలో భారతీయులకు ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు పాల్. డొనాల్డ్ ట్రంప్ భార్య కూడా అమెరికాకు విజిట్ వీసా మీదే వచ్చిందని కేఏ పాల్ తెలిపారు. ఆమెను కూడా ఇప్పుడు పంపించేస్తే కుదురుతుందా..? అని పాల్ లాజిక్ లాగారు. ట్రంప్‌కి మిలానియా మూడో భార్య అని గుర్తు చేసిన పాల్.. ఏపీలో పవన్ కళ్యాణ్ కూడా ట్రంప్‌ను ఫాలో అవుతున్నాడంటూ కేఏ పాల్ సెటైర్లు వేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నీ దర్శనం అవుతోంది సామీ..





నాగ చైతన్య, శోభిత ఇద్దరూ కూడా ప్రస్తుతం తండేల్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. పెళ్లి తరువాత తండేల్ రిలీజ్ అవ్వడం, ఇలా పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంగా ఉన్నారనిపిస్తోంది. ఇక ఈ తండేల్ మూవీ కోసం నాగ చైతన్య గడ్డం, జుట్టు పెంచుకుని ఉన్నాడన్న సంగతి తెలిసిందే. పెళ్లి టైంలోనూ ఈ గడ్డం, జుట్టు తీయలేదు. తండేల్ రిలీజ్ అయిన తరువాతే ఈ లుక్‌ను మార్చాలని చై అనుకున్నాడట. ఇక ఇప్పుడు సినిమా రిలీజ్ అయింది కాబట్టి గడ్డం తీస్తావు అంటూ శోభిత వేసిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.

తండేల్ కోసం నాగ చైతన్య ఎంతలా కష్టపడ్డాడో అందరికీ తెలిసిందే. పెళ్లి జరుగుతున్నా కూడా తన సినిమాలోని లుక్ పోతుందని, అలానే గడ్డం, జుట్టుతోనే ఉన్నాడు. తండేల్ రిలీజ్ అయ్యే వరకు తాను ఈ లుక్‌ను మార్చుకోలేనని చెప్పాడట. ఇక ఇప్పుడు తండేల్ రిలీజ్ అయింది కాబట్టి.. తన గడ్డాన్ని చైతూ తీస్తాడని, అసలు మొహం ఇప్పుడు దర్శనం అవుతుంది సామీ అంటూ శోభిత వేసిన ఫన్నీ పోస్ట్ మీద చై స్పందించాడు. తండేల్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పిన శోభితకు.. థాంక్యూ నా బుజ్జితల్లి అంటూ చై రిప్లై ఇచ్చాడు.

తండేల్ లుక్‌ను రిలీజ్ వరకు మెయింటైన్ చ్ఛేయలని అల్లు అరవింద్ కూడా కండీషన్ పెట్టినట్టున్నాడు. ఇక పెళ్లికి అల్లు అరవింద్ వెళ్తే.. శోభిత ఈ విషయాన్ని అడిగిందట. కానీ రిలీజ్ వరకు తప్పదమ్మా.. వెయిట్ చేయాల్సిందే అని అన్నాడట. తండేల్ ప్రమోషన్స్ కోసం రాజులానే నాగ చైతన్య కనిపించాడు. తండేల్ రాజు ఎలా ఉంటాడో ఆడియెన్స్‌కు మరింత దగ్గరగా చూపించాలనే ఇలా గడ్డం, జుట్టుని మెయింటైన్ చేయించాలని చిత్రయూనిట్ భావించి ఉంటుంది.

ఈ సినిమా కోసం నువ్వెంత కష్టపడ్డావో నాకు తెలుసు.. ఈ అందమైన ప్రేమ కథను అందరికీ చూపించబోతోన్నావు.. తండేల్ రేపు రిలీజ్ కాబోతోంది.. ఇక ఫైనల్‌గా గడ్డం తీస్తావు.. నీ మొహాన్ని దర్శించుకునే టైం వచ్చింది సామీ అంటూ ఫన్నీగా పోస్ట్ వేసింది. ఈ పోస్ట్‌కు చైతన్య స్పందించాడు. థాంక్యూ మై బుజ్జి తల్లి అంటూ హార్ట్ ఎమోజీని షేర్ చేశాడు.


# పెళ్లి చేసుకోవద్దనే సలహా ఇస్తా



తమన్ ప్రస్తుతం మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంత బిజీగా ఉన్నాడో అందరికీ తెలిసిందే. కంటిన్యూ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా కూడా మళ్లీ యాక్టర్‌గా తమన్ మేకప్ వేసుకోబోతోన్నాడు. ఇక ఇప్పుడు క్రికెట్ అంటూ మళ్లీ క్షణం తీరిక లేకుండా బిజీగా కాబోతోన్నాడు. ఈ క్రమంలో తాజాగా ఓ పాడ్ కాస్ట్‌లో తమన్ పెళ్లి గురించి మాట్లాడిన మాటలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న జనరేషన్లో పెళ్లి అనేది వేస్ట్ అన్నట్టుగా తమన్ చెబుతున్నాడు. ఇప్పుడున్న మైండ్ సెట్‌లకు పెళ్లిళ్లు వేస్ట్ అన్నట్టుగా తమన్ చెప్పిన మాటలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెట్ అయ్యారు.. ఒకరి మీద వాళ్లు బతకాలని అనుకోవడం లేదు.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైంది.. ఇన్ స్టాగ్రాం వాడకం ఎక్కువైంది.. జనాల మైండ్ సెట్ మారింది.. కలిసి ఉండే ఆలోచనాధోరణి మారిపోయింది.. పెళ్లి చేసుకున్నా కూడా వెంటనే విడిపోతోన్నారు.. అందుకే నేను ఈ పెళ్లిళ్లు ఇప్పుడు వేస్ట్ అంటున్నాను.. నన్ను ఎవరైనా సలహా అడిగితే మాత్రం పెళ్లి వద్దు అనే అంటాను అని తమన్ చెప్పుకొచ్చాడు. తమన్ ఈ సంక్రాంతికి సందడి చేసిన సంగతి తెలిసిందే. గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ అంటూ ఈ సంక్రాంతికి తమన్ తన సత్తా చాటుకున్నాడు. గేమ్ ఛేంజర్ రిజల్ట్ తేడా కొట్టినా తమన్ ఆర్ఆర్‌కు మంచి పేరు వచ్చింది. డాకు మహారాజ్ సినిమా హిట్ అవ్వడానికి ప్రధాన కారణం తమన్ ఆర్ఆర్. ఆ మూవీకి బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది కానీ కలెక్షన్లు అంతగా రాలేదు. పండుగ సీజన్ అయినా కూడా, బ్లాక్ బస్టర్ టాక్ వచ్చినా కూడా కనీసం 200 కోట్ల గ్రాస్ కూడా రాబట్టలేకపోయింది.

# ఎంతో ఆనందంగా ఉంది



లావణ్య త్రిపాఠి తన పెళ్లి తరువాత చాలా గ్యాప్ తీసుకుని ఓ సినిమాకు కమిట్ అయింది. ఇన్ని రోజులకు మళ్లీ ఇలా సెట్‌లోకి అడుగు పెట్టింది. సతీ లీలావతి అంటూ ఇలా ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. రీసెంట్‌గానే ఈ మూవీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇక ఈ రోజు లావణ్య త్రిపాఠి సెట్స్‌లోకి అడుగు పెట్టినట్టుగా ఉంది. దేవ్ మోహన్ హీరోగా లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా ఈ చిత్రాన్ని ఫీల్ గుడ్ ఎంటర్టైనర్‌గా నిర్మిస్తున్నారు.

లావణ్య త్రిపాఠి ప్రస్తుతం సినిమాలు ఎంచుకునే తీరులో మార్పు వచ్చింది. వరుణ్ తేజ్‌ను పెళ్లి చేసుకున్నాక, మెగా కోడలిగా అడుగు పెట్టాక లావణ్య త్రిపాఠి కెరీర్ పరంగా మరింత ఫోకస్డ్‌గా ఉంటోంది. వచ్చిన ప్రతీ అవకాశాన్ని వాడుకోవడం లేదు. చాలా జాగ్రత్తగా ఆచి తూచి కథల్ని ఎంచుకుంటోంది. ఈ క్రమంలో లావణ్య త్రిపాఠి కొత్త మూవీని ప్రారంభించింది. సతీ లీలావతి అనే ఓ కొత్త మూవీని రీసెంట్‌గానే ప్రారంభించింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలకు వరుణ్ తేజ్ కూడా వచ్చాడు.

ఇక ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ తాజాగా ప్రారంభమైనట్టుంది. లావణ్య త్రిపాఠి చాలా రోజులకు ఇలా మూవీ సెట్‌లోకి వచ్చి యాక్షన్, కెమెరా అనే పదాల్ని వింటున్నట్టుగా ఉంది. ఇది చాలా ఆనందంగా ఉందని, ఎంతో సంతోషంగా అనిపిస్తోందని సతీ లీలావతి సెట్‌లోకి తాను అడుగు పెట్టినట్టుగా లావణ్య త్రిపాఠి చెప్పేసింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శర వేగంగా జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ఇదే ఏడాదిలో మూవీని విడుదల చేసే ప్లాన్‌లో మేకర్లు ఉన్నట్టుగా తెలుస్తోంది.

లావణ్య త్రిపాఠి సరసన దేవ్ మోహన్ నటిస్తున్నాడు. దేవ్ మోహన్‌కు శాకుంతలం రూపంలో మంచి డెబ్యూ పడాల్సింది. కానీ ఆ మూవీ డిజాస్టర్ అయింది. మరి లావణ్యతో చేస్తున్న ఈ చిత్రమైనా దేవ్ మోహన్‌కు తెలుగులో మార్కెట్ ఓపెన్ అవుతుందా? లేదా? అన్నది చూడాలి. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు.

భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తాతినేని అద్భుతంగా తెరకెక్కించబోతోన్నారు. మిస్ పర్‌ఫెక్ట్ అంటూ చివరగా ఓటీటీ ఆడియెన్స్‌ను లావణ్య త్రిపాఠి ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సతీ లీలావతిలో లావణ్య ఎలాంటి పాత్రను పోషిస్తుంది? ఆడియెన్స్‌ను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

# స్టార్ హీరో పక్కన హీరోయిన్‌గా చేస్తా



ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టి, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న హీరో విశ్వక్ సేన్. 'వెళ్ళిపోమాకే' అనే చిత్రంతో హీరోగా పరిచయమైన విశ్వక్.. 'ఈ నగరానికి ఏమైంది' 'ఫలక్ నుమా దాస్' సినిమాలతో యూత్ ఆడియన్స్ కు బాగా దగ్గరయ్యారు. అప్పటి నుంచి డిఫరెంట్ ప్రాజెక్ట్స్ సెట్ చేసుకుంటూ, మధ్య మధ్యలో ప్రయోగాత్మక సినిమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో 'లైలా' మూవీలో లేడీ గెటప్ వేయడానికి కూడా వెనకాడలేదు. అయితే ఇప్పుడు లేడీ పాత్ర పోషించడమే కాదు, అవసరమైతే ఇతర హీరోల పక్కన హీరోయిన్ గా చేయడానికి కూడా రెడీ అంటున్నాడు. విశ్వక్ సేన్ హీరోగా నటించిన 'లైలా' మూవీ వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14వ తేదీన రిలీజ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా గురువారం గ్రాండ్ గా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు విశ్వక్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్స్ ఇచ్చారు. "సినిమాలో లేడీ గెటప్ వేశారు కదా.. ఎవరైనా స్టార్ హీరో అడిగితే ఆయన పక్కన హీరోయిన్ గా చేస్తారా?" అని ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. చేస్తానని విశ్వక్ సమాధానమిచ్చారు. ఎవరితో చేస్తాననేది వాళ్ళు అడిగినప్పుడు చెప్తానని అన్నారు. తనకైతే ఎవరి పక్కనా హీరోయిన్ గా చేయాలని లేదని, ఆ విషయంలో మాత్రం క్లియర్ గా ఉన్నానని, హీరోగానే చేద్దామని అనుకుంటున్నాని తెలిపారు.

'లైలా' సినిమాలో విశ్వక్ సేన్ ఓవైపు అబ్బాయిగా, మరోవైపు అమ్మాయిగా కనిపించనున్నారు. ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడానికే లేడీ వేషం వేశానని, అమ్మాయి పాత్రలో ఏం మాట్లాడినా వెరైటీగానే అనిపిస్తుందన్నారు. "నేను ఈ వేషం వేసిందే నవ్వించడానికి. నవ్వించే ప్రయత్నంలో రకరకాల సౌండ్స్ వస్తాయి. యూత్ అంతా పెచ్చెక్కిపోయేలా ఎంజాయ్ చేయాలనేదే మా టార్గెట్. యూత్ కి పవర్ ప్యాక్డ్ స్టఫ్ ఇస్తున్నాం" అని విశ్వక్ అన్నారు. లేడీ గెటప్ కారణంగా ఇంట్లో ఒక్కడినే ఉండేవాడినని, గడ్డం లేకుండా బయటకు వెళ్తే సగం మంది అసలు గుర్తుపట్టేవారు కాదని చెప్పారు. లైలా గెటప్ వేయడానికి రెండు గంటలు, తీయడానికి రెండు గంటల సమయం పట్టేదని తెలిపారు.

# న్యూ లుక్‌లో అఖిల్ అక్కినేని



ఏజెంట్ ఇచ్చిన స్ట్రోక్‌తో అఖిల్ అక్కినేని తన తరువాతి ప్రాజెక్టు కోసం చాలా కష్టపడుతున్నాడు. అందుకే ఎంత గ్యాప్ వచ్చినా ఫర్లేదు అనుకొని శ్రద్ధగా 'లెనిన్' కోసం పనిచేస్తున్నాడు. అయితే సెలబ్రెటీ క్రికెట్ లీగ్ శనివారం నుంచి మొదలవుతున్న సంగతి తెలిసిందే. దీంతో తాజాగా అఖిల్ బెంగళూరుకి పయనమయ్యారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో అఖిల్ కనిపించారు. కొత్త లుక్‌లో అఖిల్ అదిరిపోయాడంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ఆ సంగతేంటో చూద్దాం.

సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫిబ్రవరి 8 నుంచి మొదలుకాబోతుంది. దాదాపు 10 సీజన్లుగా విజయవంతంగా కొనసాగుతున్న సీసీఎల్ కొత్త సీజన్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. మొదటి మ్యాచ్ తెలుగు వారియర్స్– కర్ణాటక బుల్డోజర్స్ మధ్య జరగనుంది. ఇక ఈ మ్యాచ్ ఆడేందుకు తెలుగు వారియర్స్ కెప్టెన్ అఖిల్ అక్కినేని బెంగళూరుకి పయనమయ్యారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అఖిల్ కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ వీడియోలో కారు దిగి ఎయిర్?పోర్ట్‌లోకి అఖిల్ వెళ్తున్నారు. క్రితం సారి కనిపించి లుక్‌కి దీనికి కొంచెం తేడా ఉంది. లాస్ట్ టైమ్ కనిపించినప్పుడు పొడవాటి జుట్టు, లాంగ్ బియర్డ్‌తో కనిపించారు అఖిల్. ఇప్పుడు జుట్టు కాస్త కట్ చేసి గడ్డం కూడా ఎక్కువగా లేదు. ఇక ఈ లుక్ చూసి అక్కినేని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. హాలీవుడ్ రేంజ్ కటౌట్ కానీ సరైన హిట్ మాత్రం పడలేదు. ఒక్క హిట్ వస్తే బావున్ను అంటూ కామెంట్లు చేస్తున్నారు.

అయితే చాలా మంది నెటిజన్లు మాత్రం అన్నా.. నువ్వు క్రికెటర్ అయి ఉంటే బావుండేది, ఇప్పటికైనా లేటు కాదు క్రికెటర్ అయిపో, సినిమాల్లోకి అనవసరంగా వచ్చావ్.. క్రికెటర్ అయితే సూపర్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు సీసీఎల్ విషయానికొస్తే తెలుగు వారియర్స్ టీమ్ ఇప్పటివరకూ నాలుగు సార్లు కప్పు కొట్టింది. ఇప్పుడు ఐదో సారి కూడా కప్పు కొడతామంటూ ధీమాగా ఉన్నాడు కెప్టెన్ అఖిల్.

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన తెలుగు వారియర్స్ టీమ్ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమం కూడా జరిగింది. ఇందులో తమన్, ఆది, అశ్విన్, రఘు, సామ్రాట్ సహా అఖిల్ కూడా పాల్గొన్నాడు. జట్టు యజమాని సచిన్ జోషి ఈ కార్యక్రమంలో పాల్గొని టీమ్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. "ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చి నిలబడ్డాం. ఇప్పటివరకూ మేము కప్పు నాలుగుసార్లు గెలిచాం. ఐదోసారి కూడా కప్పు కొట్టాలనుకుంటున్నాం. ఆటతో పాటు అందరినీ ఎంటర్‌టైన్ చేయాలనేదే మా ఉద్దేశం. ఉప్పల్ స్టేడియంలో ఫిబ్రవరి 14, 15న మ్యాచ్ ఆడుతున్నాం.

మరోవైపు తమన్ కూడా మరోసారి తెలుగు వారియర్స్ కప్పు కొడుతుందంటూ ఆశాభావం వ్యక్తం చేశాడు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ వల్ల క్రికెటర్ కావాలనే తన కల నెరవేరిందంటూ తమన్ చెప్పాడు. క్రికెట్ ప్రముఖులు ఆడిన మైదానంలో తాము ఆడుతుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నస్వామి స్టేడియంలో ఫిబ్రవరి 8న తొలి మ్యాచ్ జరగనుంది. మొత్తానికి సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ఫిబ్రవరి 8 నుంచి మార్చి 2 వరకూ జరగనుంది.

# సెలబ్రిటీలను టార్గెట్ చేయడం బాధాకరం



పాపులర్ యాక్టర్ సోనూసూద్‌కు అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఓ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి రాకపోవడంతో పంజాబ్ లోని లుథియానా కోర్టు ఈ వారెంట్ ఇష్యూ చేసింది. శుక్రవారం ఉదయం నుంచి ఇదే వార్త మీడియాలో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నడుస్తోంది. దీనిపై సోనూ సూద్ తాజాగా స్పందించారు. సెలబ్రిటీలను టార్గెట్ చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ విషయం మీద తన న్యాయవాదులు ఫిబ్రవరి 10న ఒక ప్రకటన ఇస్తారని చెబుతూ ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. స్ట్రెయిట్‌గా విషయాన్ని చెప్పాలంటే, నాకు ఎటువంటి సంబంధం లేని థర్డ్ పార్టీకి సంబంధించిన కేసులో గౌరవనీయ న్యాయస్థానం మమ్మల్ని సాక్షిగా పేర్కొంటూ సమన్లు జారీ చేసింది. దీనిపై మా లాయర్లు స్పందించారు. ఈ విషయంలో మా ప్రమేయం లేదని స్పష్టం చేస్తూ ఫిబ్రవరి 10న మేము ఒక ప్రకటన ఇస్తాము. మేము బ్రాండ్ అంబాసిడర్లము కాదు. మాకు ఏ విధంగానూ సంబంధం లేదు. అనవసరంగా మీడియా దృష్టిని ఆకర్షించింది. సెలబ్రిటీలు సాఫ్ట్ టార్గెట్ గా మారడం విచారకరం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,